www.jananinadam.com
RNI NO.TELTEL /12314
# జననినాదం
తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
Follow :
Simultaneously published from Asifabad & Hyderabad.
ఎడిటర్ జాధవ్ రోహిదాస్
సంపుటి : 1 సంచిక:202
బుధ వారం 18-12- 2024
పేజీలు: 5
వెల: రూ.3.00

విలెకర్లు కావలెను
జననినాదం
ప్రతి అక్షరం సామాన్యుడి అయుధవ తెలుగు దినపత్రిక
సమాజం,స్థానిక రాజకీయ అంశాలపట్లకనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత,ఓర్పు,నేర్పుగల జర్నలిస్టులకు (జననినాదం) తెలుగుదినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తిగల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్
9550100197
9490111460



## ఆదిలాబాద్ ఏజెన్సీలో
# మంచు దుప్పటి

2వ పేజీలో...

అదిలాబాద్, డిసెంబర్ 17, : ఆదిలాబాద్ జిల్లా మరో కాశ్మీరాన్ని తలపిస్తుంది. ఉత్తరాది చలిగాలుల ప్రభావంతో రాష్ట్రంలో అత్యల్ప స్థాయి కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చలి తీవ్రతతో ప్రజలు రోజువారీ పనుల్లో ఇబ్బందులు పడుతున్నారు.ఎముకలు కొరికే చలికి తోడు ఏజెన్సీలో దట్టమైన మంచు దుప్పటి ఆవహించుకుంది. వాహన రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దట్టమైన మబ్బులతో వాతావరణం చీకటిమయం కాగా ఉట్నూర్, నార్నూర్, తిర్యాని, కెరమెరి, ఆసిఫాబాద్, జైనూర్ మండలాల్లో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పతనమవుతున్నాయి. మరో వారం రోజులపాటు ఆదిలాబాద్ జిల్లాతో పాటు కొమరంభీం జిల్లాలో ఇదే స్థాయిలో శీతల గాలులు వీస్తాయని చలి తీవ్రతతో కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత పడిపోతాయని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు.



## లోక్‌సభ ముందకు
# జమిలి బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 : ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించేందుకు రూపొందించిన బిల్లు మంగళవారం లోక్‌సభ ముందుకు వెళ్లింది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం సభలో ప్రశేపెట్టింది. ఈ బిల్లులను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సభలో ప్రవేశపెట్టారు. విస్తృత సంప్రదింపులు జరిపేందుకు గానూ పార్లమెంటు ఉభయసభల ఉమ్మడి కమిటీకి ఈ బిల్లును సిఫారసు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మేఘ్వాల్ కోరారు. ఎంపీల సంఖ్య ఆధారంగా ఆయా పార్టీలకు ఈ కమిటీలో చోటు కల్పించనున్నారు. ఏ పార్టీ తరఫున ఎంతమంది సభ్యులు ఉంటారో స్పీకర్ సాయంత్రానికి ప్రకటించనున్నారు. అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ నుంచి కమిటీ చైర్మన్ ఉ ఒడనున్నారు. కమిటీలో ఉండేందుకు ఎంపీల పేర్లను ఇవాళే ప్రతిపాదించాలని రాజకీయ పార్టీలను స్పీకర్ కోరనున్నారు. ప్రాథమికంగా ఈ కమిటీ కాలపరిమితి 90 రోజులు విధించనున్నారు. తర్వాత ఈ గడువును పొడిగించే అవకాశం ఉంది.



## సిరియాపై ట్రంప్‌తో
# నెతన్యాహు చర్చలు

2వ పేజీలో...

- సిరియాతో బ్రిటన్ దౌత్య సంబంధాలు
- 50మిలియన్ల పౌండ్ల ఆర్థిక సాయం
- గోలన్ హైట్స్ విస్తరణకు ప్రయత్నాలు

జెరూసలేం, గాజా : సిరియాలోని పరిణామాలపై, గాజాలో హమాస్ చెరలోని బందీల విడుదలపై ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన ట్రంప్‌తో ఆదివారం చర్చించారు. శనివారం రాత్రి కూడా ట్రంప్‌తో మాట్లాడినట్లు నెతన్యాహు తెలిపారు. సిరియాతో ఘర్షణ పడాలని తాము అనుకోవడం లేదని నెతన్యాహు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిరియా నుండి ఎదురయ్యే ముప్పును భగం చేయడానికే తాము చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకున్నారు.



## శాసనసభలో హరీశ్ రావు, భట్టి
# లడాయి


2వ పేజీలో...

అప్పులపై వాడీవేడి చర్చ
సవాళ్లు,ప్రతిసవాళ్లతో దద్దరిల్లిన సభ
అప్పులుపై చర్చకు సిద్ధమన్న హరీశ్ రావు
ఏడాదిలోనే రూ1 లక్ష 27 వేల కోట్లు అప్పు చేసిన ప్రభుత్వం
తాము చేసింది 51 వేల కోట్ల చేశామన్న భట్టి
భట్టిపై ప్రివిలేజ్ మోషన్..
చర్చ జరగాలని హరీశ్ పట్టు

## నల్లరంగు దుస్తులు ధరించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న నిరసన



హైదరాబాద్,డిసెంబర్ 17 : లగచర్ల రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు. నల్ల రంగు అంగీలు, చేతులకు బేడీలు వేసుకుని ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరయ్యారు. ఇదేమి రాజ్యం.. ఖాకీ రాజ్యం.. దోపిడి రాజ్యం, లాఠీ రాజ్యం.. లూఠీ రాజ్యం, రైతులకు సంకెళ్లా సిగ్గు సిగ్గు అంటూ అసెంబ్లీ లాబీల్లో నినాదాలు చేశారు. లగచర్ల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శాసనమండలి సభ్యులు కూడా మండలిలో నల్లరంగు దుస్తులు ధరించి నిరసన తెలిపారు. అంతకుముందు పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ, రైతుల అరెస్టుపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఈ అంశాలపై సభలో చర్చించడానికి అనుమతించాలంటూ స్పీకర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వాయిదా తీర్మానం అందజేశారు.



## విద్యార్థులు రాష్ట్రపతిని
# ఆదర్శంగా తీసుకోవాలి

2వ పేజీలో...

- కష్టపడితే ఏదైనా సాధించొచ్చు : సీఎం నారా చంద్రబాబునాయుడు
- ఎయిమ్స్‌లో స్నాతకోత్సవానికి హాజరైన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము



## బీఆర్ఎస్‌పై ఆర్థిక శాఖ మంత్రి మాటలు
# అవాస్తవం

2వ పేజీలో...

### మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 17 : బీఆర్ఎస్‌పై కావాలనే బురద జల్లుతున్నారని, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. ఉచిత విద్యుత్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఖండించారు. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉచిత విద్యుత్‌కు రూ. 65 వేల కోట్లు విద్యుత్ శాఖకు చెల్లించామని స్పష్టం చేశారు.




## తెలంగాణలో పీడీఎస్
# రేషన్ బియ్యం దందా..

2వ పేజీలో...

బడా నేతల కనుసన్నల్లోనే తరలింపు!

నల్గొండ, డిసెంబర్ 17,: తెలంగాణా లోనూ పీడీఎస్ రేషన్ బియ్యం అక్రమ రవాణా సంచలనం రేపుతోంది. నల్గొండ జిల్లా కేం ద్రంగా గత ప్రభుత్వం హయాం లో భారీ ఎత్తున ఏపీలోని కాకినాడ పోర్టుకు తరలించి నట్లు సమాచారం. ఇప్పటికే నలుగురిని అదుపులోకి తీసు కుని విచారించగా సంచలన విషయాలు బయటపడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలో రేషన్ బియ్యం దందా వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. గత ప్రభుత్వ హయాంలోనే భారీగా రేషన్ బియ్యం దందా జరిగినట్లు తెలుస్తోంది. దాదాపు 10 ఏండ్లు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం ఈ రేషన్ బియ్యం దందా వ్యవహారాన్ని చూసీ చూడనట్లు వదిలేసిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



## సంక్రాంతికి రేవంత్
# పూర్తి సైన్యం

హైదరాబాద్, డిసెంబర్ 17,: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సహా మరో 11 మంది మంత్రులతోనే రేవంత్ సర్కార్ నడుస్తోంది. ఇంకా మరో ఆరుగురికి కేబినెట్‌లో అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతీ సారి క్యాబినెట్ విస్తరణ జరుగుతుందని బాగా ప్రచారం జరిగింది. కానీ ఇతర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ హైకమాండ్ ఆదిశగా అడుగులు లేయలేదు. కొత్త యేడాదిలో సరికొత్త జోష్‌తో తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిస్తానని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సీఎం ప్రకటనకు తగినట్టుగానే సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తోంది. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఫోకస్ పెట్టింది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం ఢిల్లీకి చేరింది. కేబినెట్‌లో కొత్త ముఖాల జాబితా షార్ట్ లిస్ట్ చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భటి విక్రమార్క ఢిల్లీలో అధిష్టానం ముందు ఉంచారు.

# తెలంగాణలో పీడీఎస్ రేషన్ బియ్యం దందా..

**మొదటిపేజీ తరువాయి...**

రాష్ట్రంలో ముఖ్యంగా నల్గొండ జిల్లాలో ఈ రేషన్ బియ్యం దందా జరిగినట్లు సమాచారం. జిల్లాలో కేవలం నలుగురే వ్యక్తులు ఈ దందాను నడిపినట్లు జోరుగా ప్రచారం నడిచింది. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో ఉన్న లీడర్ల అండండలతో ఈ నలుగురు వ్యక్తులు పదేళ్ల పాటు దందాలో చక్రం తిప్పి కోట్ల రూపాలయ పీడీఎస్ బియ్యాన్ని పక్క రాష్ట్రానికి మళ్లించినట్లు సమాచారం. అయితే ఈ రేషన్ బియ్యం దందా 'పుష్ప' సినిమా మాదిరి నడిచినట్లు తెలుస్తోంది. ఒక్కడిగా మొదలైన బియ్యం దందా ఏకంగా పదేళ్లలో జిల్లానే శాసించే స్థాయికి చేరుకుంది. సూర్యపేటకు చెందిన శంకర్ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన మొదట్లో బియ్యం వ్యాపారాన్ని చిన్నగా ప్రారంభించాడు. అయితే పదేళ్లలో అతడి వ్యాపారం బాగా వృద్ధి చెందినట్లు సమాచారం. ఎంతలా అంటే ఉమ్మడి జిల్లాను శాసించే స్థాయికి చేరుకుందని తెలిసింది. అప్పట్లో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాల ఆవిర్భావం జరిగిన విషయం తెలిసిందే. దాని అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు లీడర్ల అండదండలతో అతడు మరింత చెలరేగినట్లు.. ఇక అతడికి తోడు మరో ముగ్గురు చేతులు కలిపినట్లు తెలిసింది. రమేశ్, శివకుమార్, భిక్షపతి అనే ముగ్గురితో కలిసి సిండికేట్‌గా ఏర్పడినట్లు సమాచారం. దీంతో వీరు డీలర్ల నుంచి రేషన్ బియ్యం సేకరించి ఆ బియ్యాన్ని ఏపీలోని కాకినాడ పోర్టుకు మళ్లించి కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపణలు ఉన్నాయి. ఇక అప్పటి అధికార పార్టీ నాయకుల సపోర్ట్ ఉండటంతో పోలీసులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నలుగురు వ్యక్తులు ఇంత చేసినా.. బీఆర్ఎస్ హయంలో వీరిపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పీడీఎస్ బియ్యం అక్రమ



రవాణాపై ఫోకస్ పెట్టింది. ఈ రేషన్ బియ్యం దందాలో ఎవరెవరు ఉన్నారో ఆరో తీస్తోన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా విషయంలో ఉక్కుపాదం మోపుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే ఇటీవలే కొందరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారిని విచారించగా.. గత ప్రభుత్వ హయాంలో చక్రం తిప్పిన ఆ నలుగురు వ్యక్తులకు సంబంధించిన విషయాలు తెలిసినట్లు సమాచారం. దీంతో వెంటనే పోలీసులు శంకర్, భిక్షపతి, రమేశ్, శివకుమార్‌ను బుధవారం అదుపులోకి తీసుకుని విచారించినట్లు సమాచారం. గత బీఆర్ఎస్ హయాంలో పీడీఎస్ బియ్యం దందాలో పోలీసుల పాత్రపైనా విచారిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా పీడీఎస్ రేషన్ బియ్యం దందాలో పోలీసుల నుంచి ఎలాంటి సహకారాలు అందాయి అనే విషయంపై కూడా విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే నల్గొండ ఎస్పీ నేతృత్వంలో పోలీసులతో ఓ టీమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. దీని ద్వారా పూర్తి స్థాయిలో విచారణ జరపాలని చూస్తున్నారని సమాచారం. ఈ క్రమంలోనే కొందరి పేర్లు బయటకు వచ్చాయని.. వారి కాల్ డేటాను సైతం పోలీసులు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఆదిలాబాద్ ఏజెన్సీలో మంచు దుప్పటి



ఆదిలాబాద్ జిల్లా అతి శీతల పవనాలతో మరో కాశ్మీరాన్ని తలపిస్తుంది. ఉత్తరాది నుంచి వీస్తున్న చలిగాలుల ప్రభావంతో ఉమ్మడి జిల్లాలో ఈదురు గాలులు, రాష్ట్రంలోనే అత్యల్ప స్థాయి కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాత్రి, తెల్లవారుజామున గడ్డ కట్టే చలిలో జనం అవస్థలు వర్ణనాతీతం..చలి తీవ్రతతో ప్రజలు రోజువారీ పనుల్లో ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చలిమంటలు సాధారణంగా కనిపిస్తున్నాయి. వృద్ధులు, పిల్లలు చలికి ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. జిల్లా వాసులు ఈ పరిస్థితులను తట్టుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెబుతున్నారు. మరోవైపు పొగమంచు కారణంగా రహదారులపై వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు, చలి నుంచి రక్షణ పొందేందుకు స్వెట్టర్లు, చలిమంటలను ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఈదురు గాలులతో పాటు రాష్ట్రంలోనే అత్యల్ప స్థాయి కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాత్రి ఉదయం వేళల్లో గడ్డ కట్టే చలిలో జనం అవస్థలు పడుతున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా బేల మండల కేంద్రంలో 7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు కావడం చలి తీవ్రతకు అద్దం పడుతుంది. ఆదిలాబాద్ జిల్లా లోని 4మండలాలు, నిర్మల్ జిల్లాలోని 3 మండలాలు కొమరరంభీం జిల్లాలోని తొమ్మిది మండలాల్లో రికార్డు స్థాయిలో సింగిల్ డిజిట్లోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. ముఖ్యంగా రాత్రుళ్లు చలి ఇబ్బంది పెడుతుంది. శీతలగాలులు ఇదే విధంగా కొనసాగితే పిల్లలు, వృద్ధులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందంటున్నారు. ఏజెన్సీలో గిరిజనులు, ప్రతిరోజు పట్టణాల్లో కూరగాయలు పాలు అమ్ముకునే సాధారణ రైతులు, పారిశుద్ధ్య కార్మికులు, బస్టాండ్ రైల్వే స్టేషన్లో యాచకుల పరిస్థితి దెన్యంగా మారుతుంది. కశ్మీర్ తరహాలో చలిగాలుల నేపథ్యంలో పిల్లలు వృద్ధులు వణికిపోతున్నారని, అనారోగ్య సమస్యలు క వాడ తలెత్తే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. దగ్గు, జలుబు, చలిజ్వరం శ్వాస సంబంధ వ్యాధులు ఈసమయంలోనే ప్రభావం చూపుతున్నాయని డాక్టర్లు పేర్కొంటున్నారు. చలి తీవ్రత నేపథ్యంలో అతి జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు పేర్కొంటున్నారు. దట్టంగా కమ్మేసే పొగ మంచు, అతి శీతల పవనాల నేపథ్యంలో వృద్ధులు పిల్లలు అతి జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆరెంజ్ అలర్ట్.. శీతల గాలులకు తోడు కనిష్ట ఉష్ణోగ్రతలతో ఏజెన్సీ ప్రజలు అల్లాడిపోతున్నారు. మరో వారం రోజుల్లో 5 నుండి 3 డిగ్రీలకు పడిపోయే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ తేల్చి చెప్పింది. ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో 7 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోద యింది. నిర్మల్ జిల్లా పెంబి మండలంలో 8.3 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా తపాలాపూర్ లో 10.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొముురం భీం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు.

# సిరియాపై ట్రంప్‌తో నెతన్యాహు చర్చలు

**మొదటిపేజీ తరువాయి...**

మరోపక్క సిరియాలోని రెబెల్ గ్రూపు హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) గ్రూపుతో దౌత్య సంబంధాలు నెలకొల్పినట్లు బ్రిటన్ విదేశాంగ మంత్రి ప్రకటించారు. హెచ్‌టిఎస్‌తో సంబంధాలు పెట్టుకున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి కూడా శనివారం ప్రకటించారు. అలాగే సిరియన్లకు 63 మిలియన్ల డాలర్ల (50మిలియన్ల పౌండ్లు) సాయాన్ని అందచేస్తున్నట్లు బ్రిటన్ ప్రకటించింది. దశాబ్ద కాలంగా సిరియాలో సాగిన అంతర్యుద్ధానికి ప్రజలు తీవ్రంగా బలయ్యారు. దేశ మౌలిక సదుపాయాల వ్యవస్థ కకావికలమైంది. పెద్ద సంఖ్యలో ప్రజలు నిర్వాసితులయ్యారు. చాలామంది దేశం విడిచి వెళ్ళిపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో సిరియన్లకు ఎంతగానో అవసరమైన మానవతా సాయం కింద ఈ మొత్తాన్ని అందచేస్తున్నట్లు బ్రిటన్ ప్రకటించింది. ప్రజల ఆహారం, వసతి, అత్యవసర ఆరోగ్య సంరక్షణతో సహా 10లక్షల మందికి పైగా ప్రజలకు తక్షణ సాయంగా 30మిలియన్ల పౌండ్లు అందుతుందని తెలిపింది. మరో 10మిలియన్ల పౌండ్లు పొరుగుదేశాల్లోని సిరియన్లకు సాయంగా లెబనాన్‌లోని ప్రపంచ ఆహార కార్యక్రమానికి అందచేయనున్నారు. మరో 10మిలియన్ల పౌండ్లు జోర్డాన్‌కు అందనుంది. గోలన్ హైట్స్ సరిహద్దులను విస్తరించాలని ఇజ్రాయిల్ భావిస్తోందని టర్కీ విమర్శించింది. ఇందుకోసం ఆదివారం ఒక ప్రణాళికను ఆమోదించారని, దాని ప్రకారం గోలన్ హైట్స్ నగరాల్లోని జనాభాను రెట్టింపు చేయాలని భావిస్తున్నారని పేర్కొంది. అదే గనుక జరిగితే బషర్ ప్రభుత్వ కూల్చివేత తర్వాత సిరియాలో సుస్థిరత నెలకొనడానికి తీసుకునే చర్యలకు ఎదురు దెబ్బ తగులుతుందని విమర్శించింది.

గత 24 గంటల్లో 69 మంది మృతి: గాజాపై ఇజ్రాయిల్ సైన్యం ఏడాదికిపైగా దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో ఇప్పటికి 45వేల మందికి పైగా పాలస్తీనియన్లు మృతి చెందిన సంగతి తెలిసిందే. తాజాగా గత 24గంటల్లో 69 మంది మృతి చెందారని వైద్య వర్గాలు పేర్కొన్నాయి. గాజా స్ట్రిప్‌లో పాఠశాలల్లో తల దాచుకుంటున్న పాలస్తీనియన్లను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ సైన్యం నాలుగుసార్లు దాడులకు పాల్పడింది. ఇజ్రాయిల్ సైన్యం పాల్పడుతున్న ఈ క్రూరమైన దాడుల్ని ఇరాన్ విదేశీ మంత్రిత్వశాఖ తీవ్రంగా ఖండించింది. దాడుల్ని ఆపాలంటూ ఐక్యరాజ్యసమితి ఎన్నిసార్లు హెచ్చరికలు జారీ చేస్తున్నా వాటిని బేఖాతరు చేస్తూ ముందుకు సాగడం, పైగా గాజాలో మారణహోమానికి అమెరికా మద్దతు ఇవ్వడం సిగ్గులేని చర్య అని ఇరాన్ అధికార ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయి విమర్శించారు.

# విద్యార్థులు రాష్ట్రపతిని ఆదర్శంగా తీసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...**

గుంటూరు జిల్లా,డిసెంబర్ 17 : ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ద్రౌపది ముర్మును ఒక ఆదర్శంగా విద్యార్థులు తీసుకోవాలని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఒక ఆదివాసి కుటుంబం నుంచి వచ్చి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అవడం ఆవిడ సాధించిన విజయమని పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌లో జరిగిన తొలి స్నాతకోత్సవ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రపతికి శాలువ కప్పి సన్మానించారు. అలాగే తిరుమల శ్రీవారి మెమొంటోను బహుకరించారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు రాష్ట్రపతి పట్టాలు అందజేశారు. మెరిట్ సాధించిన నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు ఆయూష్, ప్రకాష్ రావు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ , సత్య కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కష్టపడితే ఈ ప్రపంచంలో సాధించలేనిది లేదనడానికి ద్రౌపది ముర్ము జీవితం ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. దేశంలో ఏకు కూడా ఇలాంటి భూమి లేదని.. అమరావతి భారతదేశపు భవిష్యత్ సిటీ అని.. మంగళగిరి ఎయిమ్స్ భారతదేశంలోనే నంబర్ 1 అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 960 బెడ్లు ఉన్న ఆసుపత్రి... రూ. 1618 కోట్లు ఖర్చుతో సిద్ధమైన ఆసుపత్రి.. మంగళగిరి ఎయిమ్స్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. డాక్టర్లుగా ఎదగడానికి టెక్నికల్ నాలెడ్జ్ కూడా ఉండాలని డైరెక్టర్ మధవానంద కర్ అంటున్నారని, ఎయిమ్స్ మంగళగిరికి 10 ఎకరాలు ఇస్తామని, అవకాశం ఉంటే తనకు ఇక్కడ చదువుకోవాలని ఉందన్నారు. భవిష్యత్తులో ఎయిమ్స్ మంగళగిరికి ఎలాంటి మౌళిక సదుపాయాల లోటు ఉండనివ్వమని సీఎం స్పష్టం చేశారు. కొలనుకొండలో రీసెర్చ్ సెంటర్, ఐఐటీతో అనుసంధానించాలనుకుంటున్నామన్నారు. మెడికల్ అనేది ఇప్పుడు మెడ్ టెక్‌గా మారిపోయిందని, డీప్ టెక్‌ను మెడికల్‌లో కూడా అమలు చేయాలనుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# శాసనసభలో హరీశ్ రావు, భట్టి లడాయి

**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్ : శాసనసభలో రాష్ట్ర అప్పులు, ఎఫ్ ఆర్ ఎం బి రుణ పరిమితిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిఆర్ఎస్ మాజీ ఆర్థిక మంత్రి మధ్య వాడీవేడి చర్చ సాగింది.. ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకున్నారు.. నేడు ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర అప్పుల వివరాలను సభలో ప్రకటించారు. 2024 నవంబర్ వరకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,200 కోట్లు అని వెల్లడించారు. ఇప్పటికే రూ.1లక్ష 27 వేల కోట్ల అప్పు: దీనికి అడ్డు తగిలిన హరీశ్ రావు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనలోనే రూ.1.27 వేల కోట్ల అప్పు చేసిందని ఫైర్ అయ్యారు. ఈ లెక్కన రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం రూ.6.36 వేల కోట్ల అప్పు చేయబోతోందని అన్నారు. అప్పులపై ప్రభుత్వ పెద్దలు నోటికొచ్చినట్లుగా ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనేది పూర్తిగా అవాస్తవని ఈ విషయంలో తాను ఛాలెంజ్ చేస్తానని హరీశ్ రావు సవాల్ విసిరారు.ప్రస్తుతం రాష్ట్రానికి రూ.4.47 లక్షల కోట్ల అప్పు ఉంటే.. రూ.7 లక్షల కోట్ల అప్పు ఉన్నట్టుగా చెబుతున్నారని మండిపడ్డారు. అందుకే తాము రాష్ట్ర అప్పులపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామని స్పష్టం చేశారు. అయితే, తాము ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్లపై ఈ సమావేశాల్లోనే చర్చ పెట్టాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.అధికారం కోల్పోయినా మార్పు రాలేదు : అయితే, ఆ వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయాక కూడా బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో ఏ మాత్రం మార్పు రాలేదని.. సభలు వాస్తవాలు మాట్లాడాలని కౌంటర్ ఇచ్చారు. అప్పుల పూర్తి లెక్కలను తాము స్పష్టంగా వివరించి చెప్పామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని ఫైర్ అయ్యారు. పైగా చేసిన అప్పులను దాచేసి.. తిరిగి తమపైనే నిందలు వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన అప్పులు దాచడమే కాకుండా.. తిరిగి తమపైకి మాటల దాడికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు భట్టి చేసిందంతా చేసి తమపైనే ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారని ధ్వజమెత్తారు.సభను బీఆర్ఎస్ పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇంకెన్నాళ్లు ప్రజలను ఏమార్చుతారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీ లో చర్చ జరగాలనే తాము శ్వేతపత్రం విడుదల చేశామని అన్నారు. రాష్ట్ర అప్పులపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అప్పులపై సభలో చర్చకు భట్టి చేసిన సవాలును తాముస్వీకరిస్తున్నామని.. చర్చకు సిద్ధమని హరీశ్ రావు ప్రకటించారు.సభాపతికి గౌరవం ఇవ్వడంలా..: తనకు హరీశ్ రావు మీదర చాలా గౌరవం ఉందని.. కానీ, అలాంటి వ్యక్తి సభ అన్న.. సభాపతి అన్న గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు భట్టి. బీఏసీలో సమావేశం నుంచి వాకౌట్ చేయాల్సిన అవసరం ఏముందని హరీశ్ రావును ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారం పోయాక బీఆర్ఎస్ పార్టీకి మతిపోయిందిన భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. గడిచిన పదేళ్లలో బీఏసీ సమావేశం ఎలా నిర్వహించారో మర్చిపోయారా అంటూ చురకలంటించారు. గతంతో పాటించిన నిబంధనలే తాము ఇప్పుడు పాటించాలి కదా అని సెటైర్లు వేశారు. సభలో కూడా ఎవరైనా రూల్ బుక్ ప్రకారమే నడుచుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దీనికి హరీశ్ రావు సమాధానం ఇస్తూ బిఏసి లో చర్చించకుండా ఏ బిల్లు కూడా అసెంబ్లీలో ప్రవేశపెట్టకూడదంటూ రూల్ ను చదివి వినిపించారు.. ఇదే విషయాన్ని బిఏసిలో తాను ప్రస్తావిస్తే తనను ఓవర్ లుక్ చేశారన్నారు.. గతంలో ఎన్నడూ బిఏసి నిర్ణయాలకు వ్యతిరేకంగా సభలో ప్రవర్తించలేదన్నారు హరీశ్ రావు.

## వేములవాడలో ఏనుగుల రాకేశ్‌రెడ్డి శాంతిహోమం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 17 : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించడంతో, ఇదే అంశంపై మెజారిటీ ప్రజల విశ్వాసాలను కాపాడటం కోసం, రాజన్న కోడెల విశిష్ఠత కాపాడటం కోసం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో మంగళవారం వేములవాడలో స్థానిక నాయకులతో కలిసి శాంతి హోమం జరిపించినట్లు ఏనుగుల రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు. పరమ శివుడు, ఆదిదేవుడు, రుద్రేశ్వరుడు వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించిన పాపానికి, పాప ప్రక్షాళన కోసం, ప్రాయశ్చిత్తం కోసం ఓరుగల్లు ప్రజల తరుపున, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రాజన్న భక్తుల తరుపున, కోట్లాది హిందువుల పక్షాన కేటీఆర్ సూచనలతో వేములవాడలో శాంతి హోమం నిర్వహించినట్లు రాకేశ్ రెడ్డి తెలిపారు. రాజు తప్పు చేసినా, మంత్రి తప్పు చేసినా ఆ ప్రభావం రాజ్యం మీద, ప్రజల మీద కూడా ఉంటుంది. కాబట్టి, ఆ ప్రభావం నుండి రక్షించుకోవడమే మా ఉద్దేశ్యం అని రాకేశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఓరుగల్లు ఒక గొప్ప శైవ క్షేత్రం. అడుగడుగునా శివాలయాలలో విలసిల్లుతున్న గడ్డ, సుమారు 400 ఏళ్లపాటు ఓరుగల్లు రాజధాని కేంద్రంగా పాలన చేసిన కాకతీయులు గొప్ప శివ భక్తులు. అలాంటి, ప్రాంతం నుండి ప్రాతినిథ్యం వహిస్తూ, ప్రజా విశ్వాసాలకు విరుద్ధంగా స్వయంగా తన సిఫారసుతో రాజన్న కోడెలను కోతకు పంపి ప్రజల నమ్మకాలను, మనోభావాలను హత్య చేసింది మంత్రి కొండా సురేఖ. కాబట్టి, అంతటి అపచారానికి ప్రాయశ్చిత్తంగా, ఓరుగల్లు బిడ్డగా, శివ భక్తుడిగా ఆ పరమ శివుడికి శాంతి కలిగించడం కోసం శాంతి హోమం నిర్వహించి, కోడెను చెల్లించడం జరిగిందని ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు.

# లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

**మొదటిపేజీ తరువాయి...**

కాగా, జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు 32 రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వగా, 15 పార్టీలు వ్యతిరేకించినట్లు ఇప్పటికే రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ప్రకటించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. అసలు జమిలి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న చర్చ పెద్దయెత్తున జరుగుతున్నది. జమిలి ఎన్నికలకు అపాయింటెడ్ తేదీగా లోక్‌సభ తొలిసారి సమావేశమైన రోజును గుర్తించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. ఈ లెక్కన ఈ లోక్‌సభ తొలి సమావేశం గత జూన్ 24న జరిగింది. అంటే లోక్‌సభ కాలపరిమితి తీరిపోయే నాటికి అంటే జూన్ 24, 2029లోపు జమిలి ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. దీన్ని విశ్లేషిస్తే, 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎన్డీయే కూటమిలో మిత్రపక్షంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు కూడా జమిలి ఎన్నికలు 2029లోనే అంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. అలాగే, తన పూర్తి పదవీకాలాన్ని వదులుకోవడానికి ప్రధాని మోదీ సిద్ధంగా లేరని, ఈ క్రమంలో 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని మరికొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, 2027లో, 2028లో కూడా జమిలి ఎన్నికల నిర్వహణను కొట్టిపారేయలేమని, బిల్లు చట్టంగా మారాక, ఇది అంత కష్టతరమైన పనేమీకాదని మరికొందరు వాదిస్తున్నారు. ఇదిలాఉండగా.. సాధారణ ఎన్నికలు జరిగిన తర్వాత సమావేశమయ్యే తొలి లోక్‌సభ సమావేశంలో జమిలి బిల్లును రాష్ట్రపతి నోటిఫై చేయాలని, ఆ రోజును అపాయింటెడ్ డేగా తీసుకొంటే.. ఆ తర్వాత ఐదేండ్లకు జమిలి ఎన్నికలు నిర్వహిస్తారన్న వాదనను కూడా కొందరు తెరమీదకు తీసుకొస్తున్నారు. ఇదేజరిగితే, జమిలి ఎన్నికలు 2034లోనే జరుగొచ్చని ఇంకొందరు అభిప్రాయపడుతున్నారు.

## బీఆర్ఎస్‌పై ఆర్థిక శాఖ మంత్రి మాటలు అవాస్తవం

**మొదటిపేజీ తరువాయి...**

కానీ భట్టి విక్రమార్క తప్పుడు లెక్కలు చెబుతూ సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో రూ. 1,27,208 కోట్లు అప్పు చేసి కొత్తగా ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదు. మా హయాంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆస్తుల కల్పన చేసింది.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అప్పులు చేసి కమీషన్ల కోసం పంచుకుతిన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. అసలు తాము అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా భట్టి ఏదేదో మాట్లాడుతున్నారు. తమ హయాంలో వడ్లు కొన్నాం.. రంచన్‌గా పైసలు ఇచ్చాం. భట్టి విక్రమార్క వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## సంక్రాంతికి రేవంత్ పూర్తి సైన్యం

**మొదటిపేజీ తరువాయి...**

ఇప్పటికే రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చించారు. తమ అనుచరులకు కేబినెట్ బెర్తులు ఇవ్వాలని అటు రేవంత్ రెడ్డి, ఇటు భట్టి విక్రమార్క పార్టీ హైకమాండ్‌కి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.. అయితే.. దీనిపై మళ్లీ రాహుల్ గాంధీతో చర్చించి ఫైనల్ గా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం..సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 11 మంది మంత్రులు ఉండగా ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మాత్రం ప్రాతినిధ్యం దక్కలేదు. ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం ఇంకా ఆరుగురు కొత్త వారికి కేబినెట్‌లో చోటుకి అవకాశం ఉంది. దీంతో కచ్చితంగా ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల వారికి కేబినెట్ విస్తరణలో బెర్త్ కచ్చితంగా దక్కే అవకాశం ఉంది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలకు మంత్రి పదవులతో పాటు మిగిలిన మరో రెండు పదవులు ఎవరికి ఏ జిల్లాకు దక్కుతాయనే ఉత్కంఠ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొంది.అయితే.. కేబినెట్ విస్తరణలో మిగిలిన మంత్రి పదవుల భర్తీతో పాటు ఇప్పుడు మంత్రులకు ఉన్న శాఖలు మార్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కేబినెట్ విస్తరణ తో పాటు ఇప్పటికీ ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పోస్టులను కూడా భర్తీ చేస్తారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సీఎం, డిప్యూటీ సీఎం ఢిల్లీ టూర్ల నేపథ్యంలో సంక్రాంతి నుంచి పూర్తి సైన్యంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన పరుగులు పెట్టించనున్నారని కాంగ్రెస్‌లో జోష్ కనిపిస్తోంది..

# ఇందిరమ్మ ఇండ్ల ఇంటింట

## సర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి18:** ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింట సర్వే ప్రక్రియను నిర్ణీత గడువులుగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్ గ్రామపంచాయతీలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కొరకు గతంలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి వారి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, సర్వే ప్రక్రియలో భాగంగా ప్రతి 500 ఇండ్లకు ఒక సర్వే అధికారిని నియమించడం జరిగిందన్నారు.ఆనతరం అయాన మాట్లాడాతుప్రభుత్వం నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింట సర్వే కార్యక్రమంలో భాగంగా సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి సేకరించిన వివరాలను స్పష్టంగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయాలఅన్నారు.కాగజ్ నగర్ పట్టణంలో గల ఆదర్శనగర్ లో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కొరకు గతంలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య, గఅహ నిర్మాణ శాఖ అధికారులు, సర్వే అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## బ్యాంకు రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే




**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి18:** మహిళలు ఆర్థికంగా అభివఅద్ధి చెందేందుకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకఅత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం లతో కలిసి రాజంపేట తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తో పాటు ఇతర తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖల ద్వారా జిల్లాలోని 105 స్వయం సహాయక సంఘాలకు మంజూరైన 6 కోట్ల 89 లక్షల రూపాయల చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివఅద్ధి చెందాలని ఉద్దేశంతో ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ కమిటీ క్రింద ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివఅద్ధి పనులలో స్వయం సహాయక సంఘాల మహిళలకు భాగస్వామ్యాన్ని కల్పిస్తూ పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పన పనులను అప్పగించడం ద్వారా సంఘాల బలోపేతానికి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా క్యాంటీన్లు, ఇతర గుర్తించబడిన వ్యాపారాలలో అభివఅద్ధి చెందేందుకు రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తమ పరిధిలో బాల్యవివాహాలు జరగకుండా పర్యవేక్షిస్తామని మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, అదనపు గ్రామీణ అభివఅద్ధి అధికారి రామకఅష్ణ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులు, సెర్ప్ అధికారులు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శారద, సంబంధిత అధికారులు తదితరులు పాల్గన్నారు.



## బాల్యవివాహారహిత సమాజంకోసం కృషి

**ఆడపిల్లల రక్షణ కోసం హెల్ప్ లైన్ నెంబర్ 1098, 100, మహిళల కోసం 181**

**జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్**




జననినాదం,ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి17: కంప్యూటర్ కాలంలో కూడా బాల్యవివాహాలు చేయటం బాధాకరమని, అలాంటి వివాహాలు లేని సమాజం కోసం మనమంతా కఅషి చేయాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్న ఆడపిల్లలు ఎవరైనా గళం విప్పి చెబితే వారి వివరాలు గోప్యంగా ఉంచడంతోపాటు, వారికి అన్ని శాఖల తరఫున రక్షణ కల్పించేందుకు పనిచేస్తున్నాయని, చట్టాలు బాలల హక్కుల సంరక్షణ పనిచేస్తుందని ఆయన తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని బంగారిగూడలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో షూర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, బాల కార్మికుల నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీపీఓ రాజేంద్రప్రసాద్, మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ పవర్ యశోద, సఖి కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్, సీడీపీఓ వనజ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎంత కష్టమొచ్చినా చదువును మధ్యలో ఆపివేయొద్దని అన్నారు. చదువులో ఏదైనా ఇబ్బంది వస్తే ధైర్యంగా తమ టీచర్లకు చెప్పుకోవాలన్నారు. ఆడపిల్లల రక్షణ కోసం 1098, 100, మహిళల కోసం 181 హెల్ప్ లైన్ నెంబర్లు, షీ టీం సభ్యులు 24 గంటల పాటు పనిచేస్తున్నారన్నారు. పిల్లల కోసం ప్రత్యేక రక్షణ చట్టాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాల్యవివాహాలతో జీవితం అక్కడే ముగిసిపోతుందని అన్నారు. ఇందుకోసం పిల్లలందరూ ఎట్టి పరిస్థితుల్లో కూడా చదువు మధ్యలో మానివేయకుండా పూర్తి చేయాలన్నారు. బలవంతంగా పెళ్లికి తల్లిదండ్రులు, బంధువులు ఎవరైనా ఇబ్బంది పెడితే 1098 హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్రదించాలన్నారు. అదిలాబాద్ జిల్లా విద్యార్థులు ఇతర దేశాలలో సైతం చదువుకుంటున్నారని, కొందరు ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. భయపడకుండా 181,100,1098 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించాలన్నారు. అనంతరం షూర్ ఎన్జీవో రూపొందించిన బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరిహిన్ సుల్తానా, షూర్ ఎన్జీవో డిస్టిక్ కోఆర్డినేటర్, ఫీల్డ్ సూపర్వైజర్ తోట సుమలత, ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మి, అంగన్వాడీ టీచర్ నిర్మల, 200 మంది విద్యార్థులు పాల్గన్నారు.

## రహదారి ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

♦ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి18:** జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అధికారులు సమన్వయంతో పనిచేసే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకఅత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రత కమిటీ సమావేశానికి జిల్లా ఎస్. పి. శ్రీనివాస్ రావు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి హాజరై జాతీయ రహదారుల శాఖ, రోడ్లు భవనాల శాఖ, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, రవాణా, పురపాలక, పంచాయితీ రాజ్ శాఖల అధికారులతో రహదారులపై ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారుల ప్రమాదాల నివారణకు అధికారులు సమన్వయంతో కఅషి చేయాలని తెలిపారు. రహదారులపై ప్రయాణించే వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ లలో ప్రయాణించే వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రహదారులు, కల్వర్టులు, వంతెనల వద్ద ఏర్పడిన గుంతలను పూడ్చివేయాలని,హా అనుబంధ రహదారుల వద్ద వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారులపై స్పీడ్ గన్ లు ఏర్పాటు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపకుండా విస్తఅతస్థాయి తనిఖీలు చేపట్టాలని తెలిపారు. రాంగ్ రూట్ లో వచ్చే వారి అధికంగా ప్రమాదాలకు గురవుతున్నారని, రహదారులపై పశువులు సంచరించకుండా ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జూనియర్ కళాశాల లలో ప్రమాదాల నియంత్రణపై పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని తెలిపారు.హా రహదారులను అనుకొని ఉన్న జిన్నింగ్ మిల్లుల వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, రహదారులు ఆక్రమణకు గురికాకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఎస్. పి. మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం 139 ప్రమాదాలు జరిగాయని, ఈ సంవత్సరం జనవరి నుండి నవంబర్ నెల వరకు 133 ప్రమాదాలు సంభవించాయని, అధికారుల సమన్వయంతో ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విస్తఅతస్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని, రాంగ్ రూట్, హెల్మెట్ లేని ప్రయాణం, ఇతర రోడ్డు భద్రత నియమాలు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాహనదారులు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ. ఈ. ప్రభాకర్, రోడ్డు భవనాల శాఖ ఈ. ఈ. శైలేందర్, జిల్లా రవాణా శాఖ అధికారి రాంచందర్, జాతీయ రహదారుల సంస్థ, పంచాయతీరాజ్, ఆర్. టి. సి. అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి మండల అధ్యక్షునిగా సురేష్ గౌడ్



**జననినాదం,మొగుళ్లపల్లి:** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) మండల అధ్యక్షునిగా మండలంలోని పెద్ద కోమిటిపల్లి గ్రామానికి చెందిన మెరుగు సురేష్ గౌడ్ ను నియామకం చేసి నియామక పత్రాన్ని అందజేసినట్లు జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య తెలిపారు.సోమవారం ఎన్ హెచ్ఆర్ సి మండల కమిటీని రాష్ట్ర ఈసీ సభ్యుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా బల్లె పల్లి రాజ్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా మండల అధ్యక్షునిగా ఎన్నికైన మెరుగు సురేష్ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, జిల్లా అధ్యక్షుడు దుంద్ర కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎన్ హెచ్ ఆర్సీ బలోపేతం చేయడానికి,ప్రజా సమస్యలపై తనవంతుగా కఅషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీలపాక నరేష్ జిల్లా కమిటీ సభ్యులు బీనవేని సాంబయ్య సామాజిక ఉద్యమకారులు దొంతుల శ్రీనివాస్ కొయ్యల చిరంజీవి వంగ నరేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఈ నెల 19న మినీ జాబ్ మేళా

**జిల్లా ఉపాధి కల్పన అధికారి ఏ. రవికృష్ణ**

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి18:** జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రంలో ఈనెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎ. రవికఅష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్ కరీంనగర్ సంస్థ వారి ఆధ్వర్యంలో మంచిర్యాల, గోదావరిఖని, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాలలో పని చేసేందుకు 40 ఫార్మసిస్ట్ పోస్టులకు పి. సి. ఐ. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తో కూడిన డి/ బి ఫార్మసీ కలిగి ఉండాలని, 50 కస్టమర్ సపోర్ట్ అసోసియేట్, 100 జూనియర్ అసిస్టెంట్, 30 ఆడిట్ అసిస్టెంట్ పోస్టులకు ఎస్. ఎస్. సి./ ఇంటర్/ ఏదేని డిగ్రీ కలిగి ఉండాలని, 18-30 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9440514962, 9502786438, 9160608476 నెంబర్ లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులను సన్మానించిన ఆత్రం సుగుణక్క , విశ్వప్రసాద్ రావు



**జననినాదం,ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి 17:** ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కొమరం భీం జిల్లా అధ్యక్షుడుగా గుండ శ్యామ్,రెబ్బెన మండల యూత్ అధ్యక్షుడుగా పోదరి సాయిల ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క, డిసిసి అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, జువ్వాజి అనిల్ గౌడ్ వారికి శాలువాలతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభివఅద్ధికి కఅషి చేయాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివఅద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తఅతంగా తీసుకుపోవాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేసే దిశలో అందరి సహకారం తీసుకోవాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కఅషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చరణ్, గోలేటి మాజీ ఎంపిటిసి దుర్గం రవి తదితరులు పాల్గన్నారు.

## అఖిలభారత ప్రధాన్ ఉత్తన్ సంఘటన్ కాసిపేట మండల నూతన కమిటీ ఎన్నిక



**జననినాదం,కాసిపేట 17:** అఖిలభారత ప్రధాన్ ఉత్తన్ సంఘటన్ కాసిపేట మండల నూతన కమిటీ ని జిల్లా అధ్యక్షులుపెందోర్ లక్ష్మణ్ అధ్యక్షతన మంగళవారంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్సెంగ వెంకటేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గేడం సుభాష్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు పెందోర్ ధర్మ ముఖ్య అతిథులుగా హాజరై ఎన్నికలను నిర్వహించారు. కాసిపేట మండల అధ్యక్షులుగా కొమురం సత్యనారాయణ, కార్యదర్శిగా అడవి మన్మోహన్, ఉపాధ్యక్షులుగా మడవి రమేష్, సహాయ కార్యదర్శిగా పెందోర్ చిరంజీవి, కోశాధికారిగా కొడప శ్రీరామ్, కార్యవర్గ సభ్యులుగా అర్క రాము, కుర్సెగ మహేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## వైద్య సిబ్బందిని నియమించేలాకృషి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ**



**జననినాదం,బెల్లంపల్లి 17:** వైద్య సిబ్బందిని నియమించేలా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్, ల్యాబ్, వివిధ విభాగాలు, వార్డులను ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అక్కడే ఉన్న రోగులను అడిగి తెలుసుకున్నారు. కావలసిన సౌకర్యాలను రోగులను అడిగారు. వైద్య నిపుణులను నియమించాలని వారు కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ ఆసుపత్రికి క్యాడర్ స్టెన్త్ జీవో జారీ చేసేలా రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ కు నివేదించనున్నట్టు తెలిపారు. ఇక్కడ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటుకు ప్రతి పాదనలు పంపాలని, ఎక్కువ ప్రసవాలు జరిగేలా చూడాలని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జీడి రవికుమార్ ను ఆదేశించారు. ఆసుపత్రి ప్రహరీ నిర్మాణం కోసం ప్రతి పాదనలు పంపాలని సూచించారు. ఆస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది నియామకానికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## మైనారిటీ మహిళలు

## ఉచిత కుట్టుమిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోండి

### జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆర్. రమాదేవి

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి18:** తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మైనారిటీ మహిళలు (ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు) అందిస్తున్న ఉచిత కుట్టుమిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆర్. రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల మహిళలు ఈనెల 31వ తేదీ సాయంత్రం 5.30 గంటల లోగా టి. జి. ఓ. బి. ఎం. ఎం. ఎస్. వెబ్ సైట్ www.tgobmms.cgg.gov.in లో దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ప్రతిని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. అభ్యర్థులు తెల్ల రేషన్ కార్డు / ఆహార భద్రత కార్డు కలిగి గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయలు వార్షిక ఆదాయం కలిగి ఉండాలని, ఆధార్ కార్డు, 18-55 సంవత్సరాల వయసు, తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ / ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వారా శిక్షణ పొందిన టైలర్ సర్టిఫికెట్, కనీస విద్యార్హత 5వ తరగతి కలిగి ఉండాలని, ఆసక్తి, అర్హత గల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## చేపల వాహనంలో మద్యం తరలింపు



జననినాదం,మంచిర్యాల17: మంచిర్యాల జిల్లా ఇందారం నీలిమ వైన్స్ నుంచి బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యం తరలిస్తుండగా మంగళవారం జైపూర్ బ్లూ కోట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే ఇందారం నీలిమ వైన్స్ నుంచి టేకుమట్ల బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు రామగుండం కమిషనర్ కు అందిన పక్కా సమాచారంతో అప్రమత్తం అయిన బ్లూ కోట్ పోలీసులు అక్రమంగా మద్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ముదిరాజులకు సబ్సిడీ కింద చేపల వ్యాపారానికి మంజూరు చేసిన వాహనంలో మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నారు.

## ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ చేయాలి

### సిద్దిపేట నుండి వచ్చే బస్సులను గోడిసిర్యాలమీదుగా మళ్లీంచండి

### ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్



జననినాదం,ఖానాపూర్ 17:ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బోజ్జు పటేల్ కోరారు. మంగళవారం అసెంబ్లీలో మాట్లాడారు.మాజీ సీఎం కెసిఆర్ ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని అబద్దపు మాటలు చెప్పి అధికారాన్ని చేజికించుకున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను మోసం చేసిందన్నారు.గతంలో అనేక సార్లు ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఉద్యమాలు, ధర్నాలు రాస్తారోఖోలు నిర్వహించారని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికలో ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని, కచ్చితంగా ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని త్వరగా ఖానాపూర్ రెవెన్యూ డివిజన్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు విజ్ఞప్తి చేశారు.సిద్దిపేట నుండి దస్తురాబాద్ గోడిసిర్యాల మీదుగా బస్సులు మళ్లీంచాలి.కరీంనగర్ సిద్దిపేట ఆర్టీసీ డిపో నుండి దస్తురాబాద్ మండలం గోడిసిర్యాల మీదుగా బస్సులను మళ్లించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బజ్జు పటేల్ కోరారు.పలు మార్లు వినతి పత్రం రాశామని సమస్య త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.బస్సులను మల్లించడం ద్వారా అనేక మంది ప్రయాణికుల రవాణా కష్టాలు తిరుతాయని పేర్కొన్నారు.

## సిఆర్టి లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### టీ.ఎస్.టీ డబ్ల్యూ టి యు జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్

### సమ్మెకు మద్దతు తెలిపిన ఉపాధ్యాయ సంఘాలు



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి17: గిరిజన సంక్షేమ ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్టి లకు ఉద్యోగ భద్రతతో పాటు ఒకటో తారీఖున వేతనం, పిఎఫ్ కల్పించాలని టి ఎస్ టి డబ్ల్యూ టి యు జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ అన్నారు. సిఆర్టి ల మెరుపు సమ్మెకు మంగళవారం గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న 1200 మంది సిఆర్టీ లకు ఉద్యోగ భద్రతతో పాటు ప్రతి నేల ఒకటవ తారీకు నాడు వేతనం, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. సి ఆర్ టి లు చేస్తున్న సమ్మె ఎఫెక్ట్ ఆశ్రమ పాఠశాలలు, గిరిజన ప్రాథమిక పాఠశాల ల పైనా స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ను నమ్ముకుని గత 20 సంవత్సరాలు నుండి గిరిజన విద్యార్థులు కు విద్యను మారుమూల ప్రాంతంలో అందిస్తున్న సి ఆర్ టీ సోదరులకు న్యాయం జరిగే వరకు మా మద్దతు ఉంటుందనన్నారు. అనంతరం పీజీ హెడ్ మాస్టర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నైతం కఅష్ణరావ్ మాట్లాడుతూ మారుముల గిరిజన ప్రాంతంలోని టీ డబ్ల్యూ పి ఎస్ పాఠశాలలు మూతపడ్డాయని, అదే విధంగా హైస్కూల్లో బోధించే స్కూల్ అసిస్టెంట్ సి ఆర్ టి లు లేక లక్ష్యం 100 రోజుల ప్రణాళికకు సంబంధించిన ప్రతిరోజు జరిగే ఎస్ఎస్సి స్లీప్ టెస్టులు తీసుకునే ఉపాధ్యాయుల లేక పదవ తరగతి విద్యార్థులకు బోధన కష్టంగా మారిందని, దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఆయోమయంలో ఉన్నారనన్నారు. సిఆర్ టి ల ప్రధాన డిమాండ్ తో మొదలు పెట్టిన సమ్మె విజయవంతం అయ్యే వరకు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు సంఘం పూర్తి మద్దత్తు ఉంటుందని పేర్కొన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా నెల నెల వేతనాలు అందించి తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేసి సిఆర్డిల సర్వీస్ క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు.సిఆర్టి ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వారికి మద్దతుగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టీ డబ్ల్యూ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మడవి గోపాల్, టీఎస్ టి డబ్ల్యూ టి యు సంయుక్త కార్యదర్శి వెడ్మ యశ్వంత్ రావు, కోశాధికారి కుడ్మేత. అనంత్, ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గన్నారు.

## అన్నం పెట్టే రైతుల చేతులకు సంకేళ్లా

### ఇది ప్రజా పాలన కాదు పోలీస్ పాలన

### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**జననినాదం,గోదావరిఖని 17:** అన్నం పెట్టే రైతుల చేతులకు సంకేళ్లా....ఇది ప్రజా పాలన కాదు పోలీస్ పాలన అని లగచర్ల రైతులకు పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లగచర్ల బాధితులకు న్యాయం చేయాలిని రైతులపై పెట్టినా కేసులు ఎత్తి వేయాలి డిమాండ్ చేశారు. భూములివ్వని రైతులపై థర్డ్ డిగ్రి... అక్రమ కేసులా అని ప్రశ్నించారు.రాష్టం లో నిరంకుశ పాలన సాగుతోందని రైతు బతికే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదన్నారు. గిరిజన రైతులకు సంకేళ్లా సిగ్గు...



సిగ్గని ఇది లూఠీ రాజ్యం లాఠీ రాజ్యమన్నారు. **సిర్పూర్(యు)** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఆత్రం భగవంత్‌రావులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్క నాగోరావ్, గొడం సీతారామ్,ఆత్రం రాము, మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, నాయకులు బోద్దుపల్లి శ్రీనివాస్, బోడ్డు రవీందర్, పర్లపల్లి రవి, జిమ్మిబాబు, నూతి తిరుపతి, తోకల రమేష్, సట్టు శ్రీనివాస్, పిల్లి రమేష్, కుడుదుల శ్రీనివాస్, ముద్దసాని సంధ్యా రెడ్డి, యాసర్ల తిమ్మెతి, నిట్టూరి రాజు, వడ్లూరి రాములు, వెంకన్న, అవునూరి వెంకటేష్, కనకలక్ష్మి, గుంపుల లక్ష్మి, స్వప్న తదితరులు పాల్గన్నారు.

## డబుల్ బెడ్రూం పురోగతిపై సమగ్ర నివేదిక ఇవ్వండి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**జననినాదం,నిర్మల్ జిల్లా ప్రతినిధి17:** డబుల్ బెడ్రూం ఇండ్ల సమగ్ర నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలపై తహసీల్దారులు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పరిపాలన అనుమతులు పొందినవి, పూర్తి అయినవి, ఇంకనూ నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిపై సమగ్ర నివేదికలు అందించాలని సూచించారు. అలాగే ఇప్పటివరకు లబ్ధిదారులకు అందించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో విద్యుత్తు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలాల వారీగా మంజూరై చేపట్టిన ఇండ్ల పురోగతిపై కలెక్టర్ చర్చించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్న కళ్యాణి, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గన్నారు.



## విడిపోయిన గూడ్స్‌రైలు భోగీలు



జననినాదం, తాండూర్17: మంచిర్యాల జిల్లా తాండూరు మండలం ఐబీ సమీపంలో ( రేచిని రోడ్, రైల్వే స్టేషన్ల మధ్య) మంగళవారం సాయంత్రం గూడ్స్ రైలు బోగిలు విడిపోయాయి. కాగజ్ నగర్ వైపు నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న గూడ్స్ రైలుకు బోగీకి బోగీకి మధ్యలో ఉండే కప్లింగ్ ఊడిపోవటంతో రైలు బోగిలు విడిపోయాయి. రైల్వే అధికారులు, సిబ్బంది అప్రమతమై మరమ్మతులు చేసి గూడ్స్ రైలును పంపించారు.

## మ్యూజియంలో సదుపాయాలు కల్పించండి

### డిటిడీఓ కు వినతిపత్రం అందజేసిన కుంరం భీం ఉత్సవ కమిటీ చైర్మన్ పెందూర్ రాజేశ్వర్



జననినాదం, కెరమెరి17:జోడేఘాట్ లోని గిరిజన మ్యూజియం లో సదుపాయాలు కల్పించాలని కుంరం భీంఉత్సవ కమిటీ చైర్మన్ పెందూర్ రాజేశ్వర్ మంగళవారం డి ,టి ,డి ,ఓ, ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మ్యూజియంలో నెలకొన్న సమస్యలపై విన్నవించారు.కార్పెట్లు, కంప్యూటర్ సామాగ్రి, విఐపై కుర్చీలు,చెత్తబుట్టలు,పోడియం వద్ద ఏర్పాటు చేసే స్టాండ్లు,విఐపి మెజా బల్లలు,ఎల్ ఈడీహా ప్రొజెక్టర్, తో పాటు గిరిజన సంస్కృతి, ఉద్యమకారుల ఫోటో ఫ్రేమ్ తదితర వస్తువులను సమకూర్చాలని వినతిపత్రం లో కోరారు.

## మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- చెక్కులను అందచేసిన క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి లబ్దిదారులకు అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండ లంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కులను పంపిణీ చేశారు. మొత్తంగా 89మంది లబ్దిదారులకు రూ. 29,32,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ మంగీలాల్ , ఒకటవ డివిజన్ కార్పొరేటర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రగ్ జోల్ యాత్రను విజయవంతం చేయాలి

### కరపత్రాలను ఆవిష్కరించిన సేవ లాల్ సేన జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రూప్ లాల్ నాయక్

**జననినాదం కెరమెరి17:** ప్రజా రగ్ జోల్ యాత్రను విజయ వంతం చేయాలని సేవ లాల్ సేన జిల్లా రాథో డ్ రూప్ లాల్ నాయక్ అన్నారు. మంగళవారం కెరమెరి మండల కేంద్రంలో రగ్ జోల్ యాత్రకు సంభందించిన గోడ ప్రతులను ఆవిష్కరించి అయన మాట్లాడారు. ఈ రగ్ జోల్ యాత్ర 8న భద్రాద్రి కొత్తగూడెం లో ప్రారంభమైందన్నారు.ఈనెల 22న కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లాకు రానున్నట్లు తెలిపారు.26 న ఆదిలాబాద్ జిల్లా లోని ఉట్నూర్ లో ముగింపు ఉంటుందన్నారు. జిల్లా లోని లంబాడీ ప్రజలు, తండా నాయకులు, ఉద్యోగులు, విద్యావంతులు, కా ర్ బారి లు, దావ్ , మహిళలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అనా ర్ పల్లి మాజీ సర్పంచ్ రాథోడ్ శేషారావ్, జాటో త్ తిరుపతి, అంబాజీ నాయక్, లాలు, పవార్ రాజు, తదితరులు పాల్గన్నారు.



## లగచర్ల బాధితులకు న్యాయం చేయాలంటూ అంబేద్కర్ కు వినతిపత్రం

హైదరాబాద్: లగచర్ల బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ బి ఆర్ ఎస్ పార్టీ నేతలు బంజర హిల్స్ రోడ్ నెంబర్ 1 లోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ నాయకులు మన్నె గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆ పార్టీ నేతలు దాసోజు శ్రవణ్, రావుల శ్రీధర్ రెడ్డి, విప్లవ కుమార్, కార్పొరేటర్ మన్నే కవిత తదితరులు హాజరై అంబేద్కర్ కు అంగడి పత్రం అందజేశారు.లగచర్లలో ప్రభుత్వం అమాయక రైతులను అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా కుటుంబ సభ్యులపై ఉక్కు పాదం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం జరిగేవరకు తమ పార్టీ మద్దతుగా ఉంటుందని అన్నారు.

బుధు వారం
18-12- 2024

జననినాదం

# అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ ఏసిపి...?

**చర్యలు తీసుకోపోతే కార్పోరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

**ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య హెచ్చరిక**

జననినాదం,గోదావరిఖని 17:అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ ఏసిపి అండగా నిలుస్తున్నారని విబారిపై చర్యలు తీసుకోకపోతే కార్పోరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య హెచ్చరించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని కాశిపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనారు. అక్రమంగా నిర్మించిన హెూటల్ శ్రీమయి లగ్జరీ వెనకాల నూతన భవనాన్ని తొలగించాలని రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ అరుణశ్రీకి ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులలో చలనం లేదని, అక్రమ నిర్మాణాలకు అండగా ఉన్న టౌన్ ప్లానింగ్ ఏసిపి ని అధికారులకు వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేసారు. స్తానిక భాస్కర్ రావు భవన్ లో మంగళవారం జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మార్కపురి సూర్య హాజరై మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ అనుమతులు మంజూరు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ పరిధిలోని కాశిపల్లిలో శ్రీ మై లగ్జరీ హెూటల్ వెనకాల ఒక పెద్ద భవనం నూతనంగా నిర్మాణం జరిగిందని ఆ యొక్క భవనానికి ఎలాంటి సెల్లార్ అనుమతులు తీసుకోకుండా గ్రౌండ్ ఫ్లోర్ అనుమతితో అక్రమంగా సెల్లార్ ను నిర్మించడం జరిగిందని మరి అనుమతి ఇవ్వడానికి ఆ భవనాన్ని సందర్శించిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ విధంగా అనుమతిచ్చారో తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణం జరుగుతున్నప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూతన మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 174(5), 178(1) మరియు 181(2) ప్రకారం



ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా అవినీతికి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నూతన భవనం నిర్మాణం జరుగుతున్న సందర్భంలో ఇన్స్పెక్షన్ కి వెళ్లకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు భవనం పూర్తయిన అనంతరం అన్‌ఆథరైజ్డ్ కన్స్ట్రక్షన్ పెనాల్టీ వేసి చేతులు దులుపుకోవడం సరి అయిన చర్య కాదని అన్నారు. అనుమతి లేకుండా చిన్న రేకుల షెడ్డు వేసుకుంటేనే హుటాహుటిన టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి నిర్మాణాలను కూలగొడుతున్న అధికారులకు పారిశ్రామిక ప్రాంతంలో ఇంత పెద్ద భవనం అక్రమ నిర్మాణం అని తెలిసిన ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడం అధికారుల అవినీతికి నిదర్శనమని అన్నారు. కార్పొరేషన్ ప్రాంతంలో ఉన్నోళ్లకు ఒక చట్టం లేనోళ్లకు ఒక చట్టం లాగా కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరించడాన్ని తప్పుబట్టారు.కాశిపల్లి లో అక్రమంగా నిర్మాణం జరుగుతున్న భవనంపై వెంటనే చర్యలు తీసుకోకపోతే రామగుండం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు సాదుల శివ, ఆసాల నవీన్, రాణవేణి సుధీర్ కుమార్, వినయ్ కుమార్, మహేష్ పాల్గన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే ఎంఐఎం ఊరుకోదు

**ఆందోళన చేయటానికి సిద్ధంగా ఉన్నాం : అక్బరుద్దీన్ ఓవైసీ**



హైదరాబాద్,డిసెంబర్ 17: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోతే ఎంఐఎం ఊరుకోదు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బకాయిలను బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించింది. బీఆర్ఎస్ పెట్టిన బకాయిలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిందే అని ఓవైసీ డిమాండ్ చేశారు. శాసనసభలో జీరో అవర్ సందర్భంగా ఎమ్మెల్యే ఓవైసీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని ప్రస్తావించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, కాలేజీల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నిధుల విడుదల చేయకపోవడంతో 7 లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏడాది నష్టపోతున్నారు. ఈ నిధులు విడుదల కాకపో వడంతో విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసి కాలేజీలు నడుపుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడం కారణంగా.. 20 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా బాధపడుతున్నారు. 4 లక్షల మంది టీచింగ్ స్టాఫ్ సమయానికి జీతాలు పొందలేకపోతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం మరిచిపోవద్దు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడంతో చాలా కాలేజీలు మూతపడుతున్నాయి. ఏడాది కాలం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు కూడా విడుదల చేయడం లేదు. ఇది బర్నింగ్ ఇష్యూ. దయచేసి అడుగుతున్నా.. సగంలో సగం అయినా నిధులు విడుదల చేయాలి. విద్యార్థుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారు. ఏదో నోట్ చేసుకుంటున్నాం.. అని మంత్రులు చెప్పొద్దు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోవద్దు. తప్పకుండా నిధులు విడుదల చేయండి. ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించడం ప్రభుత్వాల బాధ్యత. నిధులు విడుదల చేయకపోతే ఎంఐఎం పార్టీ ఆందోళనలు చేపడుతుంది. నిరసనలు వ్యక్తం చేస్తాం. అన్ని పార్టీలు మద్దతు పలకాల్సిన అవసరం ఉంది అని ఎమ్మెల్యే ఓవైసీ కోరారు. ఇక ఇదే అంశంపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రయత్నించగా, స్పీకర్ మైక్ ఇవ్వలేదు.

# రోడ్డెక్కిన ఆశ్రమ సి ఆర్ టి లు, మూత పడ్డ పాఠశాలలు

- ప్రభుత్వాలు మారిన మా బతుకులు మారలే..
- విద్యకు దూరమైన గిరిజన విద్యార్థులు
- ఐటిడిఏ ఎందురుగా సమ్మెలు నిరర్వహిస్తున్న సి,ఆర్,టి,లు



జననినాదం,ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి17: ప్రభుత్వాలు మారితే మా బతుకులు మారుతుందేమో అన్ని ఎంతో ఆశతో ఉన్నము కాని ప్రభుత్వాలు మారిన మాబతుకులు మారడం లేదని ఆందోళనతో సమ్మె బాటలో సిఆర్‌టిలు తమ దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ తో గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు టీచర్లు ( సిఆర్టి) రోడ్డెక్కారు. దీనితో గిరిజన పాఠశాలలు మూతపడ్డాయి. సి ఆర్ టి లు సమ్మె బాట పట్టడంతో గిరిజన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ గత రెండు రోజులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన దాదాపు 1200 మంది సీఆర్టీలు మంగళవారం ఉట్నూర్ పట్టణంలోని ఐటిడిఏ కార్యాలయం ఎదుట సమ్మె బాట పట్టారు. గత 20 సంవత్సరాల నుండి గిరిజన విద్యకు బలోపేతం చేస్తున్న సి ఆర్ టి లు సమ్మె బాట పట్టడంతో పాటు పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులు విద్య ఆగమ గోచరంగా మారింది. ప్రభుత్వం సి ఆర్ టి లను రెగ్యులర్ చేయాలని, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని, మహిళా సి ఆర్ టి లకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూరి సెలవులు వర్తింప చేయాలని, సి ఆర్ టి లను హెల్త్ కార్డ్ సాఫ్ట్వేర్ అని అందించాలని , గ్రీవెన్స్ తో కూడిన ప్రతినెల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

**యం టి ఏస్ మంజూరు చేయాలి**

**చవాన్ దేవిదాస్ సి ఆర్ టి**



గత20 సంవత్సరాల నుండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో చాలచాలని వెతనాలు తీసుకుంటూ గిరిజన విద్యార్థులకు విద్యను అందిన్నున్నా మనారు. మాకు ఎం టి ఎస్ మంజూరు చేయాలనీ

**ఉద్యోగ భద్రత కల్పించాలి**

**సోయం కమలాకర్.**



మేము చాల చాలనివేతనాలతోగిరిజన విద్యార్థులకు సమయానికి వెళ్లి విద్యా ను అందిస్తున్నామన్నారు. రాష్ట్రప్రభుత్వం సి ఆర్ టి లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

**నెల నెల జీతాలు ఇవ్వాలి.**

**రాథోడ్ సక్కుబాయి**




సి ఆర్ టి.. మహిళ సి ఆర్ టి లకు పిల్లల సంరక్షణ కోసం వేతనంతో కూడిన చైల్డ్ కేర్ లీవ్స్ ఇవ్వాలి. ప్రతినెలా ఒకటో తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం

# అవినీతిపై పోరులో వరంగల్ యువకుడు

వరంగల్, : సమాజంలో అవినీతిని రూపుమాపేందుకు వరంగల్ కు చెందిన ఓ యువకుడు దాదాపు పది సంవత్సరాల నుంచి ఒంటరి పోరు చేస్తున్నాడు. 'జ్వాలా' అవినీతి నిరోధక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, దాని ఆధ్వర్యంలో లంచాలను నిర్మూలించాలనే ఉద్దేశంతో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు.ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని కావాలన్నా ఇప్పుడు లంచాలతోనే ఎక్కువ పని! కొందరు ఆఫీసర్లు సంతకం పెట్టాలన్నా.. మన ఫైల్ ముందుకు కదలాలన్నా చేతులు తడపక తప్పని పరిస్థితి. ఇటీవల అవినీతి నిరోధక శాఖ దాడుల్లో పట్టుబడుతున్న అధికారుల ఉదంతాలే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తుండగా.. సమాజంలో అవినీతిని రూపుమాపేందుకు వరంగల్ కు చెందిన ఓ యువకుడు దాదాపు పది సంవత్సరాల నుంచి ఒంటరి పోరు చేస్తున్నాడు.'జ్వాలా' అవినీతి నిరోధక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, దాని ఆధ్వర్యంలో లంచాలను నిర్మూలించాలనే ఉద్దేశంతో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. లోక్ సత్తా ఉద్యమ సంస్థతో కలిసి ఏటా అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు నిజాయితీగా విధులు నిర్వర్తించే అధికారులను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాడు. ఒక్కో సంవత్సరం ఒక్కో విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవినీతి నిర్మూలనకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాడు.వరంగల్ జిల్లా ఆరెపల్లి గ్రామానికి చెందిన సుంకరి ప్రశాంత్.. పీజీ వరకు చదివాడు. వ్యక్తిగతం సమాజ సేవ పట్ల ఆసక్తి కలిగిన ఆయన.. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, లంచగొండితనాన్ని కొన్ని సందర్భాల్లో స్వయంగా ఎదుర్కొన్నాడు. ఆ తరువాత అవినీతిపై పోరు నడిపించడానికి నిర్ణయించుకుని, 'జ్వాలా' పేరున అవినీతి వ్యతిరేక స్వచ్ఛంద సంస్థను స్థాపించాడు. తన స్నేహితులు, సన్నిహితులతో కలిసి ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న నిర్వహించే అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని వినూత్న రీతిలో నిర్వహిస్తున్నాడు. ముందుగా హనుమకొండ వేయి స్తంభాల గుడి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఎన్సీసీ క్యాడెట్ల సహాయంతో ర్యాలీ నిర్వహించడంతో పాటు అవినీతికి వ్యతిరేకంగా ప్లకార్డులు కూడా ప్రదర్శిస్తుంటాడు.అవినీతిపై యుద్ధం చేస్తున్న సుంకరి ప్రశాంత్.. ఇదివరకు అవినీతికి పాల్పడిన అధికారులను పట్టించిన సందర్భాలు కూడా ఉన్నాయి. కాగా అవినీతికి పాల్పడుతున్న అధికారుల్లో పరివర్తన రావడంతో పాటు లంచగొండి తనాన్ని నిర్మూలించేందుకు జనాల్లో అవగాహన తీసుకొచ్చేందుకు ప్రశాంత్ ఏటా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. మూడేళ్ల కిందట అవినీతికి పాల్పడుతున్న అధికారుల వేషం వేయించి గాడిదలతో ఊరేగింపు నిర్వహించాడు. ఆ తరువాత లంచం తీసుకోకుండా, ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న అధికారులను వరంగల్ కు రప్పించి, వారిని గుర్రాలపై ఊరేగించి సన్మానించాడు. ఎన్పీడీసీఎల్ లో ఏడీఈ గా పని చేస్తున్న పొడేటి అశోక్ తాను లంచం తీసుకోకుండా సేవలందిస్తుండటం, తన ఆఫీస్ లో కూడా లంచం ఇవ్వొద్దు అంటూ బోర్డులు ఏర్పాటు చేసుకుని మరీ విధులు నిర్వర్తిస్తుండటంతో ఆయనను పిలిపించి సన్మాన కార్యక్రమాలు నిర్వహించాడు. అంతేగాకుండా గతంలో సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో ఏఆర్ఐగా పని చేసిన సీహెచ్.నరసయ్య కూడా పైసా లంచం తీసుకోకుండా పనులు చేస్తుండటంతో విషయం తెలుసుకున్న ప్రశాంత్.. ఆయనను కూడా సన్మానించాడు.ఏటా మాదిరిగానే ఈసారి కూడా అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రశాంత్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించాడు. నీతి నిజాయితీ ఆసుపత్రిలో వెంటిలేటర్ పై ఉంటే.. అవినీతి, అక్రమాలు బాడీ బిల్డర్ గా రోజురోజుకు ముదిరిపోతున్నాయనే డిఫరెంట్ కాన్సెప్ట్ తో వేయిస్తంభాల గుడి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించాడు. ఇందుకు ఒక వ్యక్తికి నీతి, నిజాయితీ అనే పేరు పెట్టి, అంబులెన్స్ లో వెంటిలేటర్ పై చికిత్స అందిస్తూ.. అవినీతి, అక్రమాలను సూచించే బాడీ బిల్డర్లతో నగరంలో ర్యాలీ నిర్వహించాడు. వినూత్నంగా ర్యాలీ నిర్వహించడంతో వాహనదారులు, రాకపోకలు సాగించే ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జ్వాలా అవినీతి వ్యతిరేక స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ మాట్లాడుతూ దేశంలో అవినీతి రాజ్యం ఏలుతోందన్నారు. నీతి, నిజాయితీ వెంటిలేటర్ పై కొట్టుమిట్టాడుతుంటే అవినీతి బాడీ బిల్డర్ గా స్ట్రాంగ్ అవుతోందన్నారు. అవినీతి అధికారుల భరతం పట్టేందుకు ప్రభుత్వం ఫాస్ట్ కోర్టులు ఏర్పాటు చేయాలని, లంచగొండులపై కఠిన చర్యలు తీసుకుంటేనే అవినీతి నిర్మూలన సాధ్యం అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజాప్రతినిధులు అవినీతి, లంచగొండి తనానికి పాల్పడబోమంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రమాణాలు చేయాలని, ఏసీబీ ట్రాప్ అయిన అధికారులను సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. డయల్ 100 మాదిరిగానే డయల్ 1064 ద్వారా కూడా క్విక్ యాక్షన్ ఉండేలా ప్రభుత్వాలు చొరవ చూపాలని, మారుతున్న టెక్నాలజీ ఆధారంగా అవినీతి అధికారులపై నిఘా పెట్టి, దోషులను శిక్షించాలని కోరారు. దాదాపు పదేళ్లుగా ప్రశాంత్.. అవినీతిపై ఒంటరి పోరు చేస్తుండగా.. ఆయన ప్రయత్నాలతో కొందరిలోనైనా మార్పు వస్తుందేమో చూద్దాం.

# కేబీఆర్ పార్క్ వద్ద ట్రాఫిక్ చెక్



హైదరాబాద్, డిసెంబర్ 17: కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న సినీనటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ, కాంగ్రెస్ దిగ్గజ నేత జానారెడ్డి ఇళ్లకు ప్రభుత్వం మార్కింగ్ చేయడం చర్చనీయాంశమైంది. భాగ్యనగరంలో నిత్యం అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న రోడ్డు ఒకటి. ప్రముఖుల నివాసులు, నగరంలోని కీలక ప్రాంతాలన్నీ ఈ పార్కు చుట్టూనే ఉండడంతో.. ఇక్కడ ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగానే.. ఈ రోడ్డును విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు ఈ మేరకు.. ప్రాథమిక కసరత్తులు ప్రారంభించిన ప్రభుత్వం.. ప్రస్తుతం ఉన్న రహదారి నుంచి విస్తరణ చేపట్టనున్న వరకు మార్కింగ్ చేపట్టారు. కాగా.. ఈ మార్కింగ్ లో కేబీఆర్ పార్క్ చుట్టూ దాదాపు 86 ఆస్తులకు ప్రభుత్వ మార్కింగ్ చేయాల్సి వచ్చింది. అంటే.. ఆ మార్కింగ్ వరకు ఉన్న నిర్మాణాల్ని తొలగించాల్సి ఉంటుంది. ఈ మార్కింగ్ లో సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసం ఉండడంతో చర్చనీయాంశమవుతోంది. రోడ్ నంబర్ 45లోని బాలకృష్ణ నివాసం లోపల దాదాపు 6 అడుగుల మేర మార్కింగ్ చేశారు. అలాగే.. కాంగ్రెస్ దిగ్గజ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికీ ఈ రోడ్డు వెడల్పు ఎఫెక్ట్ తగిలింది. ఆయన ఇంటి ముందు ఉన్న ప్రహరీ గోడ సైతం బల్దియా అధికారులు చేసిన మార్కింగ్ లోపల ఉంది. దాంతో.. రేవంత్ సర్కార్ పనితీరుకు అంతా అభినందిస్తున్నారు. సామాన్యులైనా, సెలబ్రిటీలైనా అందరికీ ఒకే తరహా విధానాన్ని అమలు చేయడాన్ని స్వాగిస్తున్నారు.అయితే.. మార్కింగ్ చేసిన వరకు రోడ్డును విస్తరిస్తారా? లేక.. కొలతలు వేయడం వెనుక ఇంకేదైనా కారణం ఉందా అనేది తెలియాల్సి ఉంది. బల్దియా సిబ్బంది మార్కింగ్ చేసిన స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చిన అనంతరం సంబంధిత పనులు మొదలు పెడతారనే చర్చ నడుస్తోంది. ఒకవేళ మార్కింగ్ చేసినంత వరకు ఆర్అండ్‌బీ భూమి అయితే యజమానులు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు ఉండదు. లేకపోతే.. వారి నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తం అయినా.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిరభ్యంతరంగా ముందుకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే తమ ఇళ్లకు మార్కింగ్ వేయడంపై జానారెడ్డి, బాలకృష్ణ అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.కేబీఆర్ పార్క్ చుట్టూ నెలకొన్న ట్రాఫిక్ ఇబ్బందుల్ని త్వరితగతిన తగ్గించేందుకు రేవంత్ సర్కార్ కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది. జూబ్లిహిల్స్ చెక్ పోస్టు దగ్గర, కేబీఆర్ పార్క్ వాకింగ్ ట్రాక్ కు అభిముఖంగా హీరో బాలకృష్ణ ఇల్లు ఉంటుంది. అయితే ఈ స్థలంలో కొంత రోడ్డు వైడెనింగ్ లో పోతుంది. చట్ట ప్రకారం పరిహారం తీసుకుని ఆ స్థలం ఇచ్చేందుకు బాలకృష్ణ ప్రభుత్వానికి అంగీకారపత్రం ఇచ్చారని తెలుస్తోంది. ఇందుకు ప్రతిగా ఆ స్థలంలో భారీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతి ఇచ్చేందుకు ప్రభుత్వం అనుకూలంగా ఉందని తెలుస్తోంది.బాలకృష్ణ ఇంటికి మార్కింగ్ పై సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి టాలివుడ్ ను టార్గెట్ చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇందులో వాస్తవం లేదని తెలుస్తోంది. బాలకృష్ణ ఇటీవలి జూబ్లిహిల్స్ లోనే రెండు ఇళ్లు కొనుగోలు చేశారని సమాచారం. ఆయన ప్రస్తుతం ఉన్న ఇంటి స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి, మరో ఇంటికి మారాలని బాలకృష్ణ భావిస్తున్నారని సమాచారం. అయితే ఇందులో ఎలాంటి వివాదం లేదని తెలుస్తోంది.ఇక్కడి కీలక జంక్షన్లల్లో యుద్ధప్రాతిపదికన బ్రిడ్జులు, వంతెనలు నిర్మించాలనే ఆలోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. ఈ మేరకు ఇప్పటికే.. అధికారులు కసరత్తులు పూర్తి చేశారు. ఇందులో భాగంగా.. కీలక జంక్షన్లలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా స్టీల్ బ్రిడ్జీలు నిర్మించాలనే నిర్ణయానికి వచ్చారు. ఇప్పటికే డిజైన్లు సైతం సిద్ధం చేయగా.. త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు. స్టీల్ బ్రిడ్జిల నిర్మాణాల కోసం ఇప్పటికే

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.